నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

శనివారం 21 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 21, 2023
RAJANNA SIRCILLA
పేజీలు : 12
PAGES


## అభివృద్ధిని చూసి ఆదరించండి



చందుర్తి: మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, చిత్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

- వారెంటీ లేని గ్యారెంటీ హామీలను నమ్మొద్దు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్
- చందుర్తిలో పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనం
- మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాం: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ

వివరాలు 6లో..

# ₹400కే గ్యాస్ సిలిండర్



## ఆడబిడ్డలకు బీఆర్ఎస్ వరం



- పేద కుటుంబాల కోసం సీఎం కేసీఆర్ సంచలన నిర్ణయం
- అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటన
- మహిళల్లో హర్షాతిరేకాలు
- తమ గోస తీరుతుందని ఆనందం
- ఉమ్మడి జిల్లాలో 8 లక్షల కుటుంబాలకు ప్రయోజనం

వంట గ్యాస్ ధర పెంపుతో కేంద్రం సామాన్యుల నడ్డి విరుస్తున్నది. అడ్డూఅదుపు లేకుండా పెంచుతూ భారం మోపుతున్నది. పదేండ్ల పాలనలో సిలిండర్ రేటును దాదాపుగా మూడింతలు చేయగా, మళ్లీ కట్టెల పొయ్యిపైనే ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆడబిడ్డలు ఎన్నిసార్లు రోడ్డెక్కి ఆందోళన చేసినా, విజ్ఞప్తులు చేసినా కేంద్రం పట్టించుకోకపోవడంతో అధినేత కేసీఆర్ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఎవరూ ఊహించని విధంగా పేదలకు ₹400కే గ్యాస్ సిలిండర్‌ను ఇస్తామని ఈ నెల 15న ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారు. అదే విధంగా అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు కూడా అదే ధరకు అందిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇది అమలు కానుండగా, ఉమ్మడి జిల్లాలో దాదాపు 8 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనున్నది. దీనిపై ఎక్కడా చూసినా జోరుగా చర్చ జరుగుతుండగా, మహిళాలోకం హర్షం వ్యక్తం చేస్తున్నది. సీఎం కేసీఆర్ చాలా మంచి నిర్ణయం తీసుకున్నారని, ఇక తమ గోస తీరుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నది.

- రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ)

### మళ్లీ సారే రావాలి

సిలిండర్ కన్న కట్టెల పొయ్యి నయముండే. సిలిండర్ అని ఇచ్చి ఆగం పట్టించిన్రు. ధరలు పెంచుకుంటూ మాతో ఆడుకుంటున్నరు. ఎటు చూసినా మా లాంటి గరీబొళ్లకే తిప్పలు. గ్యాస్ అయిపోతే ఎట్లని భయమైతుండె. పెరిగిన సిలిండర్ ధరతోటి ఆగమవుడే తప్ప ఏం ప్రయోజనం లేదు. తెలంగాణ సర్కారు వచ్చినంక మంచి పనులు చేస్తున్నది. సీఎం కేసీఆర్ ₹400కే సిలిండర్ ఇస్తమని చెప్పిండు. ఆ సారుతోనే ధర తగ్గుతది. సిరిసిల్ల సభలో చెప్పినంక భరోసా అనిపించింది. ఈసారి కూడా సారె రావాలి.

- ఇంజాపురి వినోద (సిరిసిల్ల)



.. 2లో

## ప్రజల కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్

..8లో

ఇంటింటికీ వచ్చే కాంగ్రెస్, బీజేపీ నేతలను ఎండగట్టండి
ప్రజలకు ఏం చేశారో చెప్పాలని నిలదీయండి
రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
ఆశీర్వదించండి.. అందుబాటులో ఉంటా : చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్

## నిర్వాసితుల త్యాగాలు వెలకట్టలేనివి



చందుర్తి : చీర్లవంచ ఎన్నికల ప్రచారంలో డప్పు కొడుతున్న వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు

- ఆరు నెలల్లో సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- చీర్లవంచలో ఇంటింటా ప్రచారం
- డప్పు కొట్టి కార్యకర్తల్లో జోష్ నింపిన చల్మెడ

8లో..

## ఎములాడ పూలవనం

మూలవాగు వద్ద తెప్పలో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు

8లో..





- ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
- మురిసిన మూలవాగు
- సంబురంగా ఆడిపాడిన ఆడబిడ్డలు

వేములవాడ రాజన్న క్షేత్రం పూలవనాన్ని తలపించింది. ఆడబిడ్డల ఆటపాటలతో మూలవాగు మురిసిపోయింది. ఉదయం నుంచే తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చిన ఆడబిడ్డలు శుక్రవారం సాయంత్రం మూలవాగు వద్ద, రామరామ రామ ఉయ్యాలో.. అంటూ సంబురంగా ఆడిపాడారు. పోయిరా గౌరమ్మ.. పోయిరావమ్మా.. అంటూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ తెప్ప వద్ద నిమజ్జనం చేశారు.

- వేములవాడ టౌన్, అక్టోబర్ 20



వేములవాడ మూలవాగు వద్ద బతుకమ్మ ఆడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వినోద్ కుమార్ సతీమణి డాక్టర్ మాధవి

3లో..

## వెంకన్న క్షేత్రానికి బ్రహ్మోత్సవ శోభ

నేటి నుంచి ఆదిదేవుని ఆలయంలో బ్రహ్మోత్సవాలు



సిరిసిల్లలోని వేంకటేశ్వర ఆలయం